శుక్రవారం 23 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను


RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.


OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





రాత్రి వేళ మహిళలకు ఫ్రీ జర్నీ అంటూ ప్రచారం... ఫేక్ న్యూస్ అంటూ పోలీసుల క్లారిటీ 2లో


రేవంత్‌పై బీజేపీ పరువునష్టం దావా.. నోటీసులు పంపిన ప్రత్యేక కోర్టు 2లో


అరె బాబు ఏంద్రా ఈ పని..ఛీ.. పోస్టుమార్టం గదిలో శవాల మధ్య అదేం పనిరా..! 3లో


జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించడమే మా ప్రాధాన్యత: రాహుల్ 3లో



# విగ్రహంపై చేయ్యేస్తే వీపు చింతపండే

## అదానీ కుంభకోణంపై ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడటంలేదు? :సీఎం రేవంత్‌రెడ్డి




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 22: అదానీ కుంభకోణంపై ఈడీ విచారణ చేయాలని ఈడీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. ఈడీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్ తో పాటుగా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, సల్మాన్ ఖుర్షీద్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "అదానీ కుంభకోణంపై చట్ట సభల్లో సమాధానం ఇవ్వకుండా మోదీ పారిపోయారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు ప్రధానులు చేసిన అప్పు రూ.55వేల కోట్లు. పదకొండేళ్లలో ప్రధాని మోదీ చేసిన అప్పు లక్షా 15వేల కోట్లు. 16 మంది ప్రధానులు చేసిన అప్పు కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారని తెలిపారు. దేశంలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూది. బ్యాంకుల జాతీయీకరణతో ఇందిర మ్మ పేదలకు బ్యాంకులను అందుబాటులోకి తెచ్చారు. సాహసోపేత నిర్ణయంతో పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరమ్మదని అన్నారు. .

**ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడటంలేదు?**

దేశానికి బీజేపీ ముప్పుగా మారింది. ఈ ముప్పును తొలగించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉంది. కుంభకోణంపై బీఆరెస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడంలేదు? వాళ్లు విలీనమైతరో మలినమైతరో మాకు సంబంధం లేదు. బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడంలేదు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఈ దోపిడీ పై ఎందుకు మాట్లాడటంలేదు. దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీకి బీఆరెస్ అనుకూలం అనడానికి ఇది నిదర్శనం. జేపీసీపై బీఆరెస్ విధానం స్పష్టం చేయాలి. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని బీఆరెస్ నేతలు మాట్లాడుతున్నారు. మీ తాత ముత్తాతలు దిగొచ్చినా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏం చేయలేరని రేవంత్ రెడ్డి అన్నారు.

**విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండే..**

రాజీవ్ విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండే. ఎవడు తొలగిస్తాడో రావాలి.. తారీఖు చెప్పాలి. పదేళ్ల తరువాత ఈ సన్నాసులకు తెలంగాణ తల్లి గుర్తొచ్చింది. కనిపించే తెలంగాణ తల్లి సోనియమ్మ. ఆమె జన్మదినం డిసెంబర్ 9న సచివాలయంలోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం. మేం తెలంగాణ తల్లికి నిజమైన వారసులమని నిరూపించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ రుణమాఫీ నుంచి తప్పించుకునే ప్రయత్నం
## కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, చేవెళ్ల, ఆగస్టు 22:** రైతు రుణమాఫీ నుంచి సర్కార్ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చేవెళ్లలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలంటూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ యహంలో రియల్ ఎస్టేట్ ఆగమైతుందని అన్నారు. ఎన్నికల ముందుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఒక్క సంతకంతో డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. రుణమాఫీ అంటూ అనేక దేవుళ్లపై సీఎం రేవంత్ ఒట్టు పెట్టారని.. ఇప్పుడు రుణమాఫీ చేయకుండా దైవ ద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించారు. అసెంబ్లీలో గట్టిగా అడిగితే మమ్మల్నే తిరిగి దబాయించారని అన్నారు. నిండు సభలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కంటతడి పెట్టించారని ఫైర్ అయ్యారు. రుణమాఫీ, హామీలపై సమాధానం చెప్పే దమ్ము రేవంత్‌రెడ్డికి లేదని కేటీఆర్ విమర్శించారు.

## రుణమాఫీ మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీది
## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు




**ఇయ్యాల్టి న్యూస్,జనగామ, ఆగస్టు 22:**రైతుల రుణమాఫీ విషయంతో సీఎం రేవంత్‌రెడ్డి నిజస్వరూపం బయట పడింది. మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీది అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి జనగామకు వచ్చి కొమురవెల్లి మల్లన్న మీద ఓట్టువేసి ఆగస్టు 15 వరకు రైతులకు రుణ మాఫీ చేస్తా అన్నడు. ఏ ఊర్లో నైనా వంద శాతం రుణ మాఫీ అయిందా? అని ప్రశ్నించారు. ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ మొత్తం కాలేదని, తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదగిరిగుట్ట నర్సింహ స్వామిని వేడుకున్నాని చెప్పారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదు. రైతుబీమా, రైతుబంధు ఇచ్చి చెరువులు నింపిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది? రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. అసెంబ్లీలో చర్చకు రేవంత్ రెడ్డి భయపడ్డాడని ఎద్దేవా చేశారు. అలాగే పోలీసులను హెచ్చరిస్తున్న మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి....కొత్త మంత్రుల లిస్ట్ ఫైనల్..!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 22: తెలంగాణలో రాజకీయ వాతావరణ ఒక్కసారిగా వేడెక్కింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. గురువారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో అందరి దృష్టి వారి పర్యటన మీదే నిలిచింది. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణ కోసమే ఆ లిస్టుతో ఢిల్లీకి వెళ్లాడని టాక్ వినిపిస్తుంది. దీంతో ఆశవహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో కలిపి 12 మంది ఉన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచీ అదే మంత్రివర్గం కొనసాగుతోంది. ఎనిమిది నెలలుగా అదే కేబినెట్ ప్రభుత్వ కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ వస్తోంది. అయితే ఇప్పుడు మంత్రుల సంఖ్యను ఇంకా పెంచుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ.. అది సాధ్యపడలేదు. లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొనాల్సి రావడం, శాసన మండలిలో ఖాళీల భర్తీ, ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి నుంచి పెద్ద ఎత్తున వలసలు చోటు చేసుకోవడం, వారికి మంత్రివర్గంలో చోటు కల్పించాల్సి ఉంటుందనే కారణాల మీద మంత్రివర్గ విస్తరణ ఆలస్యమైంది. ఇప్పుడు దీనిపై చేపట్టిన కసరత్తు ఓ కొలిక్కి వచ్చినట్టేనని తెలుస్తోంది. మొత్తంగా ఆరుమందిని కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకోవాలని రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు చెబుతున్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మల్?రెడ్డి రంగారెడ్డి, గడ్డం వివేక్, ప్రేమసాగర్ రావు, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, బాలునాయక్, రామ్మోహన్ రెడ్డి, రామచందర్ నాయక్, మదన్ మోహన్ రావులకు బెర్త్ కన్‌ఫర్మ్ అవుతుందని అంటున్నారు.

### కవితకు మళ్లీ ఫుల్ వైరల్ ఫీవర్..
## ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 22:** ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. వైరల్ ఫీవర్?తో బాధపడుతున్న కవితను అధికారులు వెంటనే ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ కవితకు చికిత్స అందిస్తున్నారు. కవిత గైనిక్ సమస్య, వైరల్ ఫీవర్? తో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. ఆమెకు వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఎటువంటి ప్రమాదం లేదని జైలు అధికారులు తెలిపారు. కాగా.. ఇటీవల కవిత అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. ఆమె తీవ్ర జ్వరం ,నీరసంతో బాధపడ్డారు. కవిత కళ్లు తిరిగి పడిపోవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత కవితను మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో మనీలాండరిగ్ నేరారోపణలతో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత దాదాపు 5 నెలలగా జైలులో ఉన్నారు. కవితపై సీబీఐ, ఈడీలు వేర్వేరు కేసులు నమోదు చేశాయి.

## శాంతి స్థాపనకు భారత్ మద్దతు

### పోలాండ్‌లో ప్రధాని మోదీ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 22:** ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ రోజుల్లో త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. గురువారం పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టాస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ పరిశీలన జరిగింది. "ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళన. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతో శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది" అని ప్రధాని మోదీ ప్రకటించారు.

### మరో నాలుగు రోజులు భారీ వర్షాలు..
## ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 22:** రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించి ఎల్లో అలర్ట్ జారీ చేసింది...

### తెల్లరేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్..
## జనవరి నుంచి సన్న బియ్యం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణ సర్కార్ పేదల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనవరి నుండి తెల్లరేషన్ కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం ఈ ప్రకటన జారీ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1629 రేషన్ డీలర్ల భర్తీ చేపడుతున్నట్టు, ఇందుకు సంబంధించిన విధి , విధానాలను తయారు చేయాలని.. వీలైనంత త్వరగా వారిని భర్తీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పేదలు తిండి కోసం ఎన్నో కష్టాలు పడతారని, వారు కూడా అందరితో పాటు సన్నబియ్యం తినాలని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే ఊరుకునేది లేదని అన్నారు. కొన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డీలర్లు బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే డీలర్షిప్ రద్దు చేస్తామని మంత్రి ఉత్తమ్ హెచ్చరించారు. అన్ని గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో, పాఠశాల మధ్యాహ్న భోజనాల్లో నాణ్యత పాటించాలని అన్నారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 23 ఆగస్టు 2024



## రేవంత్‌పై బీజేపీ పరువునష్టం దావా.. నోటీసులు పంపిన ప్రత్యేక కోర్టు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 22:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పరువు నష్టం కేసు నమోదైంది. మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తమపై అబద్ధాలు ప్రచారం చేశారంటూ బీజేపీ పరువు నష్టం దావా వేసింది. దీనిపై హైదరాబాద్‌లోని ప్రజాప్రతినిధుల కోర్టు సీఎంకు గురువారం నోటీసులు పంపింది. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తుందంటూ రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేశారని బీజేపీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ ప్రచారంలో నిజం లేనప్పటికీ ప్రజల్లో పార్టీపై అపనమ్మకం, గందరగోళం ఏర్పడ్డాయని పేర్కొన్నారు. మే 4న కొత్తగూడెం సభలో రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. వెంకటేశ్వర్లు తరపున కోర్టుకు హాజరైన న్యాయవాది హంసా దేవినేని మాట్లాడుతూ.. పరువు నష్టం కేసులో రేవంత్‌రెడ్డికి కోర్టు నోటీసులు జారీచేసిందని, ఆయన కోర్టుకు ఎప్పుడు రావాలన్న విషయాన్ని న్యాయస్థానం నేడు నిర్ణయిస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను బీజేపీ ఎత్తివేస్తుందన్న రేవంత్ వ్యాఖ్యలపై ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం పరువు నష్టం కేసు పెట్టినట్టు వివరించారు.



## యాదాద్రిలో పాప పరిహార పూజలు...

### ఎమ్మెల్యే కాలేరుతో కలసి పాల్గొన్న మంత్రి హరీశ్ రావు

ఇయ్యాల్టి న్యూస్, యాదాద్రి, ఆగస్టు 22 :ఆగస్టు15 లోగా రైతులందరికి రుణ మాఫీ చేస్తా అని రేవంత్ రెడ్డి యాదాద్రి స్వామి మీద ఒట్టేసి రైతులను దగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు ఎలాంటి కీడు జరగొద్దని కోరుతూ ఆలయాల పర్యటన మొదలు పెట్టామన్నారు.గురువారం యాదాద్రి లోని తూర్పు రాజ గోపురం వద్ద పాప పరిహార పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు చేశామని తెలిపారు. హరీశ్ రావు వెంట అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు



## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 22:అనారోగ్యం తో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు సీఎం సహానిధి ద్వారా మంజురైన ఆ ర్థిక సహాయాన్ని(చెక్కులు) అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెక్కులు పంపిణీ చేశారు. గురువారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో 12 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.5లక్షల 50 వేల విలువగల చెక్కులను అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజ లకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో బీటీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ చెక్కులు అందజేసిన బీఆర్ఎస్ నేత దూసరి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 22: మాజీ మంత్రి టి.హరీశ్ రావు సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి గోల్నాకకు చెందిన 11 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.3లక్షల60 వేల విలువగల చెక్కులను గురువారం గోల్నాక కార్పొరేటర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా..

### వీహెచ్‌తో కలసి పాల్గొన్న అంబర్ పేట నాయకులు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 22: అదానీ వ్యవహారంపై జేపీసీ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు గురువారం పీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఈడీ కార్యాలయం వద్ద తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు పాల్గొన్నారు.ఆధాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలని, సెబీ ఛైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలి, సెబీ ఛైర్మన్ రాజీనామా చేయాలని, దోషులకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి అప్సర్ యూసుఫ్ జైహి, లక్ పతి యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాసిని షరీఫ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, చందు పటేల్ తదితరులు ఉన్నారు.

## అచ్యుతాపురం ఘటన..

## మృతుల కుటుంబాలకు రూ.కోటి.. గాయపడ్డవారికి రూ.50 లక్షలు..

### ముఖ్యమంత్రి చంద్రబాబు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , ఆగస్టు 22 : ఏపీ అచ్యుతాపురం సెజ్ లోని ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. గురువారం విశాఖపట్నం చేరుకున్న ఆయన... నేరుగా మెడికవర్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. బాధితులు త్వరగా కోలుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. అనంతరం బాధితుల కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. ఎవరూ భయపడొద్దని, ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడుతూ... ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం కలచివేసిందని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందజేస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 60 రోజులు మాత్రమే అవుతోందని... ఈ ప్రమాదానికి ఎవరు కారణమని ప్రశ్నించారు. వైసీపీ తప్పులు చేసి... ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తోందని మండిపడ్డారు.



## మా తమ్ముడు దందాలు చేసుకోవచ్చు కానీ..

## సెబి ఛైర్మన్ షేర్‌లు కొనుక్కోవద్దా: ఎంపీ రఘునందన్ రావు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 22:మా తమ్ముడు దందాలు చేసుకోవచ్చు కానీ.. సెబి ఛైర్మన్ షేర్‌లు కొనుక్కోవద్దా రేవంత్ రెడ్డి అని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశం మీద దేశ ప్రజాస్వామ్యం మీద, కోర్ట్ ల మీద రాహుల్ గాంధీ కి నమ్మకం లేదని, బ్లిట్జ్ మ్యాగజైన్ లో వచ్చిన వార్త పై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదన్నారు రఘునందర్ రావు. అదానీ నీ రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టాలని రేవంత్ రెడ్డి ఎందుకు ఆహ్వానించావు అని, వ్యాపారాన్ని విస్తరించాలని రాజీవ్ గాంధీ తనను కోరారు అని అదానీ చెప్పారన్నారు. హిండెన్ బర్గ్ ను అడ్డం పెట్టుకొని ఏమీ చేద్దామని అనుకుంటున్నారని, భారత షేర్ మార్కెట్ ను దెబ్బ తీయాలని అనుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.


## తెలంగాణ స్పోర్ట్స్ లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 22: తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన రాష్ట్ర స్పోర్ట్స్ లోగో ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ ఏ సోనీ బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు అనురాధ, చంద్రారెడ్డి, రవీందర్, సుజాత, అసిస్టెంట్ డైరెక్టర్ కందారి బట్టర్,జిల్లా హైదరాబాద్ జిల్లా యువజన క్రీడ అభివృద్ధి అధికారి సుధాకర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## రాత్రి వేళ మహిళలకు ఫ్రీ జర్నీ అంటూ ప్రచారం

### ఫేక్ న్యూస్ అంటూ పోలీసుల క్లారిటీ




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 22:సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రసరించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీసులు పబ్లిక్ అడ్వయిజరీ జారీ చేశారు. అర్ధరాత్రి సమయంలో మహిళలకు "ఉచిత రైడ్ సర్వీస్" గురించి తప్పుడు దావా ఆన్‌లైన్‌లో విస్తృతంగా షేర్ చేశారు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల మధ్య ఒంటరిగా ఉన్న మహిళలు హెల్ప్‌లైన్ నంబర్‌లను సంప్రదించడం ద్వారా ఉచిత పోలీసు వాహనంలో ఇంటికి వెళ్లడానికి అభ్యర్థించవచ్చని పేర్కొన్న వైరల్ పోస్ట్, అధికారులచే "తప్పుదోవ పట్టించేది" అని లేబుల్ చేయబడింది. అలాంటి సర్వీస్ ఏదీ లేదని హైదరాబాద్ సిటీ పోలీసులు స్పష్టం చేశారు. అటువంటి ధృవీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేయడం వల్ల ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు , గందరగోళం ఏర్పడుతుందని పోలీసులు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా భద్రతా సేవలకు సంబంధించి ఖచ్చితమైన , తాజా సమాచారం కోసం అధికారిక ఛానెల్‌లపై ఆధారపడాలని వారు పౌరులను కోరారు. ఇలాంటి పుకార్లు ఎవరూ నమ్మవద్దన్న పోలీసులు కోరారు.

## ములుగులో బీఆర్ఎస్ నాయకుల ధర్నా..

## రైతులను కాంగ్రెస్ నమ్మించి మోసం చేస్తోందని ఫైర్



ఇయ్యాల్టి న్యూస్, ములుగు జిల్లా, ఆగస్టు 22 : రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాల్లో భాగంగా గురువారం ములుగు జిల్లాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పిలుపు మేరకు మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతుల పక్షాన మంగపేట మండలంలోని గంపోనీగూడెం మన గ్రోమోర్ దగ్గర, ఏటూరు నాగారం – బూర్గంపాడు ప్రధాన రహదారిపై బైఠాయించారు .ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రెండు లక్షల రైతు రుణమాఫీని పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాలికంఠ శంకర్, కూర్బన్ ఆలీ ,యడ్లపెల్లి నర్సింహారావు, కర్రీ శ్యాంబాబు, చిన్నబాబు, సిహెచ్ రాజేందర్, శ్రీనివాస్ చారి, కోరం సంతోష్, కొమరం రాంమూర్తి, వెంకట్ రెడ్డి, చీకుర్తి సుధాకర్, తిరుపతి ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం,మహిళా మండల అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, మైనారిటీ మండల అధ్యక్షులు, ఆఫ్జల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య, రావుల రమణ, తుక్కని శ్రీనివాస్, ముసలయ్య, పుల్లారావు, సాంబశివరావు, యాగ్గడి అర్జున్, గొల్లపెల్లి శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లాభాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 22: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నాడు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 147 పాయింట్లు లాభపడి 81,053 వద్ద ముగియగా, నిఫ్టీ 41 పాయింట్లు ఎగిసి 24,811 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్-30 స్టాక్స్‌లో 18 లాభాల్లో ముగియగా, 12 నష్టాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్, ఐడీబీఐ బ్యాంకు, టైటాన్ టాప్ గెయినర్స్‌గా ఉండగా... మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటా మోటార్స్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. డాలర్ మారకంతో రూపాయి 4 పైసలు క్షీణించి రూ.83.94 వద్ద ముగిసింది.

బ్యాంకులు, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ స్టాక్స్ మంచి లాభాల్లో ముగిశాయి. ఆటో, ఫార్మా, ఐటీ, మీడియా రంగాలు మాత్రం నష్టాల్లో ముగిశాయి. మిగతా స్టాక్స్ సానుకూలంగా ముగిశాయి. అదానీ పవర్, అంబుజా సిమెంట్స్‌లో 5 శాతం వాటాను విక్రయించేందుకు అదానీ గ్రూప్ చూస్తోందనే వార్తల నేపథ్యంలో ఈ స్టాక్స్ 3 శాతం మేర క్షీణించాయి.




## మహిళలపై లైంగిక దాడుల నియంత్రణకు కఠిన చట్టం

### ప్రధాని మోదీకి దీదీ లేఖ



ఇయ్యాల్టి న్యూస్,వెస్ట్ బెంగాల్, ఆగస్టు 22: దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలు, చిన్నారులపై లైంగిక దాడులు ఆందోళన రేకెత్తిస్తున్నాయని, వీటి నియంత్రణకు కఠిన చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటన కలకలం రేపిన క్రమంలో ప్రధాని మోదీకి దీదీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశవ్యాప్తంగా రోజూ దాదాపు 90 లైంగిక దాడుల కేసులు నమోదవడం భయోత్పాతం కలిగిస్తోందని ప్రధానికి రాసిన లేఖలో మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారని పశ్చిమ బెంగాల్ సీఎం ముఖ్య సలహాదారు అలపన్ బందోపాధ్యాయ్ గురువారం వెల్లడించారు. దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అరాచకాలు సమాజంలో విశ్వాసాన్ని, మనస్సాక్షిని ప్రభావితం చేస్తున్నాయని ఈ లేఖలో ఆమె పేర్కొన్నారు. మహిళలు భద్రతతో విశ్వాసంతో జీవించేలా చూసేందుకు ఈ అరాచకాలకు చరమగీతం పాడేందుకు పూనుకోవడం మన కర్తవ్యమని దీదీ లేఖలో ప్రస్తావించారు.

# వీడు మనిషి కాదు జంతువు..!

## కోల్‌కతా రేప్-హత్య నిందితుడి సీబీఐ సైకో ఎనాలసిస్ టెస్ట్‌లో సంచలన విషయాలు

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 22: కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసుకు సంబంధించి దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. కాగా.. ఈ కేసులో నిందితుడు సంజయ్‌రాయ్‌పై సీబీఐ మానసిక విశ్లేషణ నిర్వహించగా అందులో సంచలన విషయాలు బయటపడ్డాయి. నిందితుడు సంజయ్‌ది లైంగికంగా వికృతమైన మనస్తత్వం, జంతువులను పోలిన ప్రవృత్తిని కలిగి ఉన్నాడని తేలింది. మరోవైపు.. నేరం జరిగిన ప్రదేశంలో సంజయ్ రాయ్ ఉన్నట్లు సాంకేతిక, శాస్త్రీయ ఆధారాల ద్వారా ధృవీకరించబడినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. సీబీఐ ఈ కేసును హ్యాండవర్ చేసుకునే ముందు.. కోల్‌కతా పోలీసులు అత్యాచార బాధితురాలి గోళ్ల కింద కనిపించిన రక్తం, చర్మంపై ఉన్న గుర్తులు సంజయ్ రాయ్ చేతులపై ఉన్న గాయాలతో సరిపోలుతున్నాయని చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు స్టేటస్ రిపోర్టును సీబీఐ సుప్రీంకోర్టుకు సమర్పించింది.



## మరీ ఇలా తయారైతురేంట్రా.!

### పొదల చాటున హగ్గులు, ముద్దులు..సీన్ కట్ చేస్తే..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 22: ఈ మధ్యకాలంలో ప్రేమికులు హద్దులు దాటేస్తున్నారు. నాలుగు గోడల మధ్య గుట్టుగా జరగాల్సిన కొన్ని పనులను సైతం.. నలుగురు మధ్యలోకి తీసుకొచ్చి.. తమ పరువును తీసేసుకుంటున్నారు. సిటీ ఏదైనా.. టౌన్ ఎక్కడైనా.. పార్కుల్లోకి వెళ్తే చాలు.. పొదల మాటున కనిపించేదల్లా ఒక్కటే.. లవర్స్ మధ్య రొమాన్స్‌లు, ముద్దులు, హగ్గులు.. ఇలాంటి సంఘటనలు సర్వసాధారణమైపోయాయి. ఇదొక్కటే కాదు.. ఈ మధ్య మెట్రోలో, రైళ్లలో, బస్సుల్లో కూడా ఇదే సీన్‌లు దర్శనమిస్తున్నాయి. ఇక తాజాగా అలాంటి ఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇద్దరు ప్రేమికులు పొదల్లో రొమాన్స్ చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.పార్కులు, బస్టాండ్‌లు తదితర బహిరంగ ప్రదేశాల్లో ప్రేమికులు రొమాన్స్ చేస్తూ పట్టుబడటం.. ఇతరులు వాళ్లకు తగిన బుద్ధి చెప్పడం లాంటి ఘటనలు మనం గతంలో చూసే ఉంటాం. ఇప్పుడు పార్క్‌లోని పొదల్లో ప్రేమజంట ముద్దులాడుతూ దొరికిపోయారు. ఠాకూర్ మాన్ సింగ్ అనే ఇన్‌స్టా యూజర్ ఈ వీడియోను ఇంటర్నెట్‌లో పోస్ట్ చేశాడు.

వైరల్ అవుతున్న వీడియోలో, ఇద్దరు ప్రేమికులు పార్క్‌లోని పొదల చాటున రొమాన్స్ చేస్తుండటాన్ని మనం చూడవచ్చు. సరస సల్లాపాలలో నిమగ్నమైన ఆ బాయ్ ఫ్రెండ్, గర్ల్‌ఫ్రెండ్‌ను ఓ వ్యక్తి రెడ్‌హ్యాండెడ్‌గా వీడియో తీశాడు.

## డ్రైవర్ లేకుండానే అర కి.మీ ప్రయాణం


### 'ఆ చిన్నారిని దేవుడే కాపాడాడు..' రన్నింగ్ బైక్‌పై చిన్నారి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 22: పిల్లలు దేవుడితో సమానం అంటారు.. ఈ వీడియో చూస్తే అది నిజమేనని అనిపిస్తుంది. బిజీ రోడ్డుపై జరిగిన ఓ ప్రమాదంలో తల్లిదండ్రులు ఇద్దరూ బైక్‌పై నుంచి కింద పడిపోతే.. అదే బైక్‌పై ఉన్న చిన్నారి మాత్రం ఎవరో పట్టుకున్నట్లు బైక్‌పై అలాగే కూర్చుంది. ఇక బైక్ కూడా ఎవరో నడుపుతున్నట్లు తొనక్కుండా బెనక్కుండా ఎవరూ డ్రైవ్ చేయకుండానే రోడ్డుపై ఇతర ఏ వాహనాలను ఢీ కొట్టకుండా చాలా దూరం వెళ్లింది. అలా వెళ్లిన బైక్ రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదను ఢీ కొట్టడంతో చిన్నారి సురక్షితంగా ఫుట్‌పాత్ గడ్డిపై పడింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మీరూ వీడియో చూసేయండి..ఈ వీడియోలో బిజీ రోడ్డుపై భార్య బిడ్డలతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి కలినిపిస్తాడు. అదే రోడ్డుపై ఇతర వాహనాలు కూడా యమ స్పీడ్‌లో వెళ్తుంటాయి. ఇంతలో బైకుకు అనుకోని ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న మరో బైకును బలంగా ఢీ కొట్టడంతో.. దానిపై కూర్చున్న దంపతులు ఇద్దరూ కింద పడిపోయి.. కొంతదూరం దొర్లుకుంటూ వెళ్లారు. కానీ బైక్‌పై కూర్చున్న చిన్నారి మాత్రం తన సీట్లో అలాగే కూర్చుని ఉండటం వీడియోలో చూడొచ్చు. అంత ప్రమాదం జరిగితే బైక్ కింద పడలేదు సరికదా.. రోడ్డుపై వెళ్తున్న ఏ వాహనాన్ని కూడా ఢీ కొట్టలేదు. అలా రోడ్డుపై నేరుగా వెళ్తున్న బైక్‌ను చూసి.. రోడ్డుపై ఇతర వాహనాల్లోని ప్రయాణికుల ఒక్క క్షణం గుండె ఆగిపోయినంత పనైంది. అలా ఏకంగా 500 మీటర్ల వరకు వెళ్లిన బైక్ రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదలకు ఢీ కొనడంతో చిన్నారి గడ్డిపై పడింది. ఈ ప్రమాదంలో చిన్నారికి ఎలాంటి గాయాలు తగలకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది.



## వీడి తెలివి తెల్లారా... ఐస్క్రీమ్ పకోడీ అంట.. ఎట్లున్నదంటే!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 22: సోషల్ మీడియాలో విచిత్ర వంటకాలకు సంబంధించి అనేక వీడియోలు వైరల్ అవుతుంటాయి. సంప్రదాయ వంటకాలను విభిన్న రీతిలో తయారు చేస్తూ వీడియోలు, రీల్స్ చేస్తున్నారు చాలా మంది. వ్యూస్ పిచ్చితో చేసే ఇలాంటి వీడియోల వల్ల ఇంటర్ నెట్ ప్లాట్‌పామ్ వేదికగా ప్రతిరోజు ఎన్నో రకాల వంటకాలు పుట్టుకొస్తున్నాయి. మహిళామణులు కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. ఎన్నడూ ఎవరూ చేయని కాంబినేషన్‌లో వంటలు వండుతూ అందరి ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు. ప్రయోగాల పేరుతో ఐకానిక్ వంటకాలతో ఆడుకుంటున్నారు మరికొందరు. ప్రస్తుతం ఇక్కడ వైరల్ అవుతున్న వీడియో కూడా అలాంటిదే.వైరల్ వీడియోలో ఒక వ్యక్తి ఐస్ క్రీం పకోడాలు తయారు చేస్తున్నాడు. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో చర్చనీయాంశంగా మారింది. చాకోబార్ ఐస్‌క్రీమ్‌ను శెనగపిండి మిశ్రమంలో ముంచి బజ్జీల్లా వేయిస్తున్నాడు. వైరల్‌గా మారిన ఈ వీడియో చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు దీనిని చాలా వింతగా పరిగణిస్తున్నారు. మరికొందరు మాస్టర్‌చెఫ్‌లో చూపించడానికి అర్హమైనదిగా భావిస్తారు. అయితే, ఇది ఎలా తింటార్రా బాబు అంటూ మరికొందరు ప్రశ్నిస్తున్నారు. వీడియో చూస్తే మీరు కూడా షాక్ అవుతారు..ఈ వీడియో హ్యాండిల్‌తో లో షేర్ చేయబడింది. ఇది ఇప్పటివరకు దాదాపు 60 లక్షలకు వీక్షించారు. చాలా మంది వినియోగదారులు వీడియోపై స్పందించారు. ఓహ్ గాడ్%ా%ఐస్ క్రీం కూడా డీప్ ఫ్రై చేస్తున్నారంటూ ఒకరు రాయగా, మరొకరు దీనిపై స్పందిస్తూ.. ఓరీ దేవుడా ఇలాంటి వాళ్ల నుంచి రక్షించేందుకు నువ్వు దిగిరావాల్సిందే..అంటూ పేర్కొన్నారు.



## 125 సంస్థలకు బాంబు బెదిరింపులు


### యూదులు లక్ష్యంగా హెచ్చరికలు




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 22: కెనడాలో ఒకేసారి 125 సంస్థలకు బాంబు బెదిరింపులు రావడంతో ప్రభుత్వం అప్రమత్తం అయింది. మాల్స్, ఆస్పత్రులకు ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులన్నీ ప్రధానంగా యూదులు లక్ష్యంగా వచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు. ఇక రంగంలోకి దిగిన పోలీసులు, డాగ్ స్క్వాడ్స్, బాంబు స్క్వాడ్స్ తనిఖీలు చేపట్టారు. ఇదిలా ఉంటే మంగళవారం ఢిల్లీలో కూడా ఇదే తరహాలో బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీ, కెనడాకు వచ్చిన మెయిల్స్ చెక్ చేయగా.. ఒకే రకమైన మేటర్ ఉన్నట్లుగా గుర్తించారు. ఈ మెయిల్స్ బెదిరింపులపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. యూదులు ఈ భూమ్మీద జీవించడానికి అర్హులు కాదంటూ సందేశంలో హెచ్చరించారు.

## అరె బాబు ఏంద్రా ఈ పని..ఛీ..పోస్టుమార్టం గదిలో శవాల మధ్య అదేం పనిరా..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 22: ఓ పక్క దేశంలో కోల్‌కతా ఘటన తీవ్ర సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కాగా.. ఆ ఘటన మరువక ముందే అత్యాచార ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా.. నోయిడాలో ఓ షాకింగ్ వీడియో వెలుగులోకి వచ్చింది. సెక్టార్ 94లో ఉన్న పోస్ట్‌మార్టం హౌస్‌లో అశ్లీల వీడియో బయటపడింది. ఓ ఉద్యోగి ఒక మహిళతో లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. అంతేగాక.. ఆ నీచ పనిని మరో వ్యక్తి వీడియో తీస్తున్నాడు. కాగా.. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి.. ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. స్వీపర్‌ని ఉద్యోగం నుంచి తొలగించారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలో.. పోస్ట్‌మార్టం హౌస్‌లోని డీప్ ఫ్రీజర్ రూమ్‌లో ఒక వ్యక్తి మహిళతో అభ్యంతరకరమైన స్థితిలో కనిపించాడు. వీడియోను రికార్డ్ చేస్తున్న వ్యక్తి ఇప్పుడు తన వంతు అని చెబుతున్నాడు. మృతదేహాలను డీప్ ఫ్రీజర్‌లో ఉంచిన గదిలో ఈ నీచపనికి పాల్పడ్డారు. అయితే.. పోస్ట్‌మార్టం హౌస్‌లో మహిళా ఉద్యోగి ఎవరూ లేరు. ఈ క్రమంలో.. ఆ మహిళను బయటి నుండి తీసుకువచ్చినట్లు భావిస్తున్నారు. ఆ మహిళ అక్కడకు ఎలా వచ్చిందనే సందేహాలు తలెత్తుతున్నాయి. చట్టపరమైన అవసరాల ప్రకారం భద్రపరచబడిన మృతదేహాలను తారుమారు చేసే అవకాశం ఉంటుంది. కాగా.. మహిళతో సంబంధం ఆమె అంగీకారంతోనే జరిగిందా లేక బలవంతంగా జరిగిందా అనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పోస్టుమార్టం నిర్వహించే హౌస్ లో ప్రతిరోజూ ఇద్దరు స్వీపర్లు విధులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం.. ఒక వైద్యుడు, ఫార్మసిస్ట్ ఒక్కొక్కరు పోస్ట్ మార్టం కోసం వెళతారు. ఈ వీడియో డాక్టర్, ఫార్మాసిస్ట్ రావడానికి రెండు గంటల ముందు తీశారు. కాగా.. పోస్టుమార్టం హౌస్ లో పని చేసే స్వీపర్ కాంట్రాక్ట్‌పై పనిచేస్తున్నట్లు పోస్టుమార్టం హౌస్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ జైసాలాల్ తెలిపారు. అతడిని ఉద్యోగం నుంచి తొలగించినట్లు చెప్పారు. పోస్ట్ మార్టం హౌస్ లో ఇలాంటి చర్యలను సహించబోమన్నారు. చాలా మంది ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసి, వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించడమే

### మా ప్రాధాన్యత: రాహుల్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 22: జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించడమే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ప్రాధాన్యతని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఇది ఎన్నికలకు ముందే జరుగుతుందని ఊహించామని కానీ, ఎన్నికల కోడ్ విడుదలైందన్నారు. శ్రీనగర్‌లో గురువారం కాంగ్రెస్ శ్రేణులతో సమావేశమైన తర్వాత మాట్లాడిన రాహుల్ జమ్మూకశ్మీర్ ప్రజలతో తనకు చాలా అనుబంధముందన్నారు. జమ్మూ, కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించడం ఒక ముందడుగని పేర్కొన్నారు. వీలైనంత త్వరలో జమ్మూకశ్మీర్ ప్రజల హక్కుల పునరుద్ధణ జరుగుతుందని రాహుల్ ఆశించారు. సాయం అందించడంలో ప్రజలకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందని వివరించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శుక్రవారం 23 ఆగస్టు 2024



చూసి ముర్వాలే

## ఎయిర్ పోర్ట్‌లో నానితో సమంత.. ఇద్దరూ కలిసి ఎక్కడికి వెళ్తున్నట్టు..?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 22: న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం తన 'సరిపోదా శనివారం' సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా ఆగస్టు 30న పాన్ ఇండియా వైడ్ రిలీజ్ కానుంది. దీంతో నాని అన్ని రాష్ట్రాల్లోనూ ప్రమోషన్స్ గట్టిగానే చేస్తున్నాడు. ఈ క్రమంలో నాని ముంబైకి వెళ్తూ హీరోయిన్ సమంత ని కలిసాడు. నాని ముంబై వెళ్తూ సమంతని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో కలిసాడు. సమంత కూడా నాని వెళ్తున్న ఫ్లైట్ కే ముంబైకి వెళ్తుండటంతో ఇద్దరూ ఎయిర్ పోర్ట్ లో కలిసి ఫ్లైట్ వద్దకు వెళ్లారు. నాని, సమంత కలిసి నడుస్తున్న వీడియో, బస్ లో ఫ్లైట్ వద్దకు వెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత కూడా ప్రస్తుతం బాలీవుడ్ మీదే ఎక్కువ ఫోకస్ పెట్టడంతో ముంబైకి, ఇక్కడికి ట్రావెల్ చేస్తుంది.నాని, సమంత కలిసి గతంలో నటించిన సంగతి తెలిసిందే. చాలా గ్యాప్ తర్వాత ఈ ఇద్దరూ ఇలా కలిసి సరదాగా మాట్లాడుకోవడం, ఆ వీడియోలు వైరల్ అవుతుండటంతో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## త్రిశూలం పట్టిన చిరంజీవి.. 'విశ్వంభర' ఫస్ట్ లుక్ రిలీజ్.. మెగాస్టార్ బర్త్ డే స్పెషల్..




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 22:మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు కావడంతో ఫ్యాన్స్, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక చిరంజీవి సినిమాల నుంచి ఏమైనా అప్డేట్స్ వస్తాయా అని కూడా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి యువీ క్రియేషన్స్ లో డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. సిస్టర్ సెంటిమెంట్ తో పాటు సోషియో ఫాంటసీ నేపథ్యంలో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. త్రిష, ఆషిక రంగనాథ్ ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తుండగా మరింతమంది స్టార్స్ కూడా నటిస్తున్నారు. నేడు చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఉదయం విశ్వంభర సినిమా నుంచి ఒక పోస్టర్ రిలీజ్ చేయగా తాజాగా ఫస్ట్ లుక్ అంటూ మరో కొత్త పోస్టర్ ని రిలీజ్ చేసారు. ఈ పోస్టర్ లో చిరంజీవి త్రిశూలం పట్టుకొని ఓ భారీ కొండపై కొత్త లోకంలోకి వెళ్తున్నట్టు ఉంది. ఈ పోస్టర్ చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. సోషియో ఫాంటసీ అని సినిమాని ప్రమోట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పోస్టర్ చూస్తేనే సినిమా దానికి తగ్గట్టు ఉండబోతుందని తెలుస్తుంది. ఇక మెగాస్టార్ పుట్టిన రోజున ఇలాంటి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఈ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10 న రిలీజ్ కాబోతుంది.

## పుష్ప 2 అప్డేట్ ఇచ్చిన సుకుమార్..
## అందుకే సినిమా లేట్ అవుతుంది..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 22: అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా కోసం అభిమానులతో పాటు దేశమంతా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ ఆగస్టులో రిలీజ్ అవ్వాల్సిన పుష్ప 2 ఇంకా షూటింగ్ అవ్వకపోవడంతో డిసెంబర్ 6కి వాయిదా వేశారు. దీంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. ఇప్పటికే పుష్ప 2 నుంచి గ్లింప్స్, సాంగ్స్ వచ్చి అంచనాలు పెంచాయి. తాజాగా సుకుమార్ పుష్ప 2 సినిమా గురించి మాట్లాడాడు. రావు రమేష్, అంకిత్ కొయ్య, ఇంద్రజ ముఖ్య పాత్రల్లో నటించిన మారుతి నగర్ సుబ్రహ్మణ్యం. ఈ సినిమాని సుకుమార్ భార్య తబిత సుకుమార్ రిలీజ్ చేస్తుంది. దీంతో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి సుకుమార్, అల్లు అర్జున్ గెస్టులుగా వచ్చారు.ఈ ఈవెంట్లో సుకుమార్ పుష్ప 2 గురించి మాట్లాడుతూ.. అభిమానులకు మంచి సినిమా అందించడానికి మేము రెస్ట్ తీసుకోకుండా కష్టపడుతున్నాము. కొన్ని సీన్స్ కి ఎక్కువ టైం తీసుకుంటున్నాము, క్వాలిటీ విషయంలో నేను రాజీ పడను. అందుకే పుష్ప 2 లేట్ అవుతుంది. అల్లు అర్జున్ పర్ఫార్మెన్స్, సినిమా రెండూ అద్భుతంగా ఉంటాయి అని అన్నాడు.ఇక సుకుమార్ భార్య తబిత సుకుమార్ పుష్ప 2 గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం పుష్ప 2 క్లైమాక్స్ షూట్ జరుగుతుంది. బన్నీ, సుకుమార్ ఇద్దరూ బిజీగా ఉన్నా ఈ ఈవెంట్ కి వచ్చారు అని తెలిపింది. అల్లు అర్జున్ పుష్ప 2 గురించి మాట్లాడుతూ.. డిసెంబర్ 6న పుష్ప 2 రిలీజ్ అయ్యాక అస్సలు తగ్గేదేలే అని అన్నారు.







## మెగా కోడలు లావణ్య త్రిపాఠి లేటెస్ట్ ఫోటోస్..
## యువరాణిలా మెరిసిపోతూ !



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 22: టాలీవుడ్? హీరోయిన్ , మెగా వారింటి కోడలు లావణ్య త్రిపాఠి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఫొటోస్ ఇవే...

## కృతి శెట్టి స్టన్నింగ్ లుక్ ..
## పింక్ డ్రెస్‌లో కొంటె చూపులతో మాయ చేస్తూ



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 22:ఉప్పెన భామ కృతి శెట్టి తన లేటెస్ట్ ఫోటోలు షేర్ చేసింది. వెన్స్‌డే స్పెషల్ అంటూ పింక్ డ్రెస్ ఫిదా చేసింది. ప్రస్తుతం ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




## పూనమ్ బజ్వా షాకింగ్ లుక్ ..
## పలుచని టాప్‌లో గ్లామర్ షోతో

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 22: నటి పూనమ్ బజ్వా మరోసారి తన గ్లామర్ షోతో రెచ్చిపోయింది. కలరింగ్ అంటూ పెన్సిల్ పట్టి పొట్టి బట్టల్లో హాట్‌ట్రీట్ ఇచ్చింది. ప్రస్తుతం ఆమె ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

## సంప్రదాయ దుస్తుల్లో తమన్నా సొగసులు...
## మనోహర రూపంలో మిల్కీ బ్యూటీ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 22: మిల్కీ బ్యూటీ తమన్నా సంప్రదాయ దుస్తుల్లో గులాబీ రేకులాంటి అందంతో కనువిందు చేసింది. కొత్త పెళ్లి కూతురుగా ముస్తాబై ముగ్ధమనోహరంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.